క్లుప్తంగా

బుడారిసింగిలో మంత్రి పర్యటన రేపు

మందస: బుడారిసింగి గ్రామంలో మంత్రి సీదిరి అప్పలరాజు మార్చి ఒకటో తేదీన పర్యటిస్తారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సర్పంచ్ సురేష్‌కుమార్‌పాణిగ్రాహి, ఎంపీటీసీ సభ్యుడు సీర లోకనాథం బుధవారం తెలిపారు. గౌడ సామాజిక భవనం, ప్రయాణికులు విశ్రాంతి భవనం, ముర్ధమేఖో కమ్యూనిటీ హాల్ భవనాలను ప్రారంభిస్తారని చెప్పారు.

బెల్లుపడకాలనీలో జగనన్న సురక్ష వైద్య శిబిరం


శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రమేష్

ఇచ్ఛాపురం: బెల్లుపడకాలనీ-1 సచివాలయం పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ శిబిరాన్ని పర్యవేక్షించారు. 507మంది రోగులు హాజరయ్యారు. వీరిలో అవసరమైన 483 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్యులు ఎం.అఖిల్ మనోహర్, బి.శ్రీకన్య, సీహెచ్ ప్రమీల, కె.సాయి మనోజ్, ఆర్.శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా సుదర్శన యాగం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వ వార్డు సూదికొండ ప్రాంతంలోని వినాయ మందిరం వద్ద సుద ర్శన యాగాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పలాసకు చెందిన పురోహితుడు రమే ష్ శాస్త్రం పరంగా సుదర్శన యాగాన్ని చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి పాటుపడండి


మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీరామమూర్తి

నందిగాం: ప్రతి కుటుంబానికి మేలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. కవిటిఅగ్రహారంలో నాయకులతో కలిసి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. నాయకులు బొమ్మాళి గున్నయ్య, మర్లపాడు సర్పంచ్ దట్టి తనూజ, అంబోడి విష్ణు, బోరుభద్ర సోమేశ్వరరావు, కణితి నారాయణమూర్తి, పిట్ట శ్రీను ఉన్నారు.

మరుగుజ్జుకు ఆర్థిక సాయం

టెక్కలి రూరల్: స్థానిక భూలోకమాత వీధిలో నివాసం ఉంటున్న సత్తు భీమ పుట్టుకతోనే మరుగుజ్జు దివ్యాంగుడు. తల్లి కూలి పనులు చేసుకుంటూ కుమారుడుని పోషిస్తుంది. అయితే భీమా ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. విషయం తెలుసుకున్న టెక్కలి అభయం యువజన సేవాసంఘం సభ్యులు డాక్టర్ లింగాల రమేష్ సౌజన్యంతో బాధిత కుటుంబానికి నెలకు సరిపడా 25 కేజీల బియ్యం, 20 రకాల నిత్యావసర సరుకులు, రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని సమకూర్చారు. వీటిని భీమ కుటుంబసభ్యులు బుధవారం అందజేశారు. సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాస్, లాడి కామేశ్వరరావు, ఎస్.సింహాచలం, వీరబద్రచారి ఉన్నారు.

విద్యుత్ శాఖ డీఈఈగా కృష్ణమూర్తి

టెక్కలి: టెక్కలి విద్యుత్ శాఖ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా సీహెచ్ కృష్ణమూర్తి బుధవారం బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లా గజపతినగరం ఏఈగా పని చేస్తూ పదోన్నతిపై టెక్కలి బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేసిన డీఈఈ శ్రీనివాసరావు జిల్లా కేంద్రంలోని విద్యుత్ స్టోర్‌కు బదిలీ అయ్యారు. కొత్తగా విధుల్లోకి చేరిన డీఈఈ కృష్ణమూర్తిని కార్యాలయ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు అభినందించారు.

వసతుల కల్పనకు ప్రాధాన్యం

కంచిలి: ఆవాస ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్ప నకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. గోకర్ణపురం సచివాలయం పరిధి జె.శాసనాం గ్రామంలో 15వ ఆర్థిక సంఘం మండల పరిషత్ నిధులు రూ. 2.1 లక్షల వ్యయంతో మంజూరైన సిమెంటు డ్రైనేజీ నిర్మాణ పనుల్ని బుధవారం ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ గుడ్డిపద్ర వేణు, ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి ధర్మారావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దుర్గాసి ధర్మారావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తలగాన తిరుపతిరావు, ఉపసర్పంచ్ గొరకల కుమారస్వామి, మర్ల జేజేరావు, మర్ల మోహనరావు, గార వైకుంఠరావు, కాళ్ల వైకుంఠరావు, గొరకల హేమసుందరరావు పాల్గొన్నారు.

శతశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

ఇచ్ఛాపురం రూరల్: పదో తరగతిలో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. కె.శాసనాం ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన వార్షికోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుగ్గు చక్రవర్తిరెడ్డి అందజేసిన పరీక్ష ఉపకరణలను విద్యార్థులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు ఎ.చిరంజీవి, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.


సంతబొమ్మాళి: బోరుభద్ర జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల సైన్స్ యూనిట్ల ప్రదర్శన


సంతబొమ్మాళి: సీవీ రామన్ ఆకృతిలో దండుగోపాలపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు


వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లి హైస్కూల్‌లో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


కవిటి ప్రభుత్వ పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హెచ్ఎం బెందాళం మల్లేశ్వరరావు

సైన్స్‌తోనే మానవ మనుగడ

సైన్స్‌తోనే మానవ మనుగడ సాధ్యమని వక్తలు అన్నారు. జాతీయ సైన్స్ డేను బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్ ఎఫెక్ట్ సృష్టికర్త సర్ సీవీ రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సైన్స్ ఉపాధ్యాయులను సత్కరించి గౌరవించారు. విద్యార్థులు పలు రకాల ప్రాజెక్టులతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు సైన్స్ గొప్పతనాన్ని వివరించారు. సైన్స్‌పై అవగాహన పెంచి మూఢ నమ్మకాలను సమాజం నుంచి దూరం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు సైన్స్‌పై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కవిటి కల్యాణి పాఠశాలలో చిన్నారుల వైజ్ఞానిక మేళా


సోంపేట: బారువ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల వైజ్ఞానిప్రదర్శన


ఇచ్ఛాపురం రూరల్: కేధారిపురం పాఠశాలలో సైన్స్ ప్రాజెక్టులతో ఉపాధ్యాయులు విద్యార్థులు


మందస: కొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు


కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గణపతిరావు, అధ్యాపకులు


ఇచ్ఛాపురం: జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల సైన్ ప్రాజెక్టుల ప్రదర్శన


కోటబొమ్మాళి: చీపుర్లపాడు యూపీ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు


కంచిలిలో సైన్స్ ఉపాధ్యాయుడు యారడి శంకరరావును సన్మానిస్తున్న ఎంఈవో-2 కె. చిట్టిబాబు

మందసలో టైలర్స్ డే వేడుకలు

మందస: మండలంలోని మందస, హరిపురంలో బుధవారం టైలర్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ టైలర్స్ జీవితాలు కష్టాల్లో ఉన్నాయని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. నిత్యం కుట్టు మిషన్లపై కూర్చొనడంతో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్లు దాటిన దర్జీలకు పింఛన్లు మంజూరు చేయాలని, కుట్టు మిషన్లు, ఇతర పరికరాలు ఉచితంగా అందజేయాలని, షాపులకు ఉచితంగా విద్యుత్ సదుపాయం కల్పించాలన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ వి.వి.రమణమూర్తి, టైలర్స్ సంఘం నాయకులు తారకేశ్వరరావు, బి.హరికృష్ణ రెడ్డి, నటరాజ్, శంకరరావు, లక్ష్మణరావు, సంతోష్, అభినాష్ పాల్గొన్నారు.


సోంపేట: వేడుకల్లో పాల్గొన్న టైలర్లు


మందసలో ర్యాలీ చేస్తున్న టైలర్లు

సోంపేట: బారువ మేజర్ పంచాయతీలో శ్రీనూకాలమ్మ అమ్మవారు టైలర్స్, వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు నిర్వహించారు. సీనియర్ టైలర్లను దుశ్శాలులతో సన్మానించారు. ప్రభుత్వం పది వేల రూపాయలు అందజేస్తుండడంపై ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, సభ్యులు కాళీదాసు, బాలకృష్ణ ఉన్నారు.

ప్రతిఒక్కరూ ఓటుహక్కుని వినియోగించుకోవాలి

ఇచ్ఛాపురం: ఓటు ఉన్న ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కుని తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఈఆర్‌వో బి.సుదర్శణదొర కోరారు. ఓటు హక్కుపై బీఎల్‌వోలు, విద్యార్థులతో పట్టణంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో మానవహారం చేశారు. తహసీల్దార్ ఎం.బి.అప్పారావు, ఎలక్షన్ డీటీ శ్రీహరి, డీటీ శ్రావణ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


బస్టాండ్ కూడలిలో విద్యార్థుల ర్యాలీ

వేడుకగా వేంకటేశ్వరుని కల్యాణం

కవిటి: కె.కొత్తూరు గ్రామంలోని శ్రీదేవి, భూదేవీ సమేత వేంకటేశ్వరస్వామికి బుధవారం ఐదో వార్షికోత్సవం సందర్భంగా కల్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. కె.కొత్తూరు గ్రామస్తులు, ఆలయ అనువంశిక ధర్మకర్తలైన జగతి భావన వంశీయులు సంయుక్తంగా కల్యాణోత్సవాన్ని జరిపించారు. వేకువజామున ఆలయ అనువంశిక అర్చకులు, గ్రామస్థులచే సుప్రభాత సేవ, నిత్యదర్శనాలు, సింహాచలం వేదపాఠశాల పురోహితులు అప్పలరాజుస్వామి, రాజేష్‌స్వామి, జీవీనరసింహం స్వామి, గార మన్మథరావు స్వాముల ఆధ్వర్యంలో పుణ్యాహవచనం, విశ్వక్సేన పూజ, నవకలశ స్థాపన, స్నపనం, ఆరాధన, అభిషేక, నిత్య పూజాధికాలు చేశారు. మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో శ్రీదేవి, భూదేవీ సమేత వెంకటేశ్వరస్వామికి కల్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం భారీసంఖ్యలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు పూడి నీలాచలం పాల్గొన్నారు.


సామూహిక కుంకుమార్చనల్లో దంపతులు

జీఓ 1108 రద్దుకు సమరశీల పోరాటమే శరణ్యం

సంతబొమ్మాళి: కాకరాపల్లి థర్మల్ ప్లాంట్‌కు సంబంధించి జీఓ 1108 రద్దు కోసం సమరశీల పోరాటం సాగించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా నాయకుడు నంబారి వెంకటరావు పిలుపునిచ్చారు. కాకరాపల్లి థర్మల్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో పోలీసుల కాల్పుల్లో అమరులైన జీరు నాగేశ్వరరావు, సీరపు ఎర్రయ్య, బత్తిన బారికయ్యల 13వ వర్ధంతి సందర్భంగా బుధవారం పోతునాయుడుపేట అమర స్మృతి స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ పోలీసులు అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని, స్వదేశీ మత్స్యకార సంఘాలకు తంపర భూములను ప్రభుత్వం లీజ్ అనుమతులను మంజూరు చేయాలని, అక్రమ రొయ్యిల చెరువులను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాకరాపల్లి థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ కార్యదర్శి ఎం.నర్సింగరావు, నాయకులు గన్ను, కారుణ్య కేశవ, కోత మధు, సోమేష్, కె.శంకరప్రసాద్, పోరాట కమిటీ నాయకులు, ఏఐకెఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.


అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు

‘అభివృద్ధి విషయంలో చర్చకు సిద్ధమా’

టెక్కలి: టెక్కలి నియోజకవర్గంలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపై టీడీపీ నాయకులకు దమ్ముంటే బహిరంగ చర్చకు రాగలరా అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగాది హరి, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు కె.అజయ్‌కుమార్, పి.వైకుంఠరావు, బి.తులసీరావు సవాల్ విసిరారు. బుధవారం వారు మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో టెక్కలిలో అచ్చెన్నాయుడు అభివృద్ధి చేశారంటూ ఆ నాయకులు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. గడచిన టీడీపీ పాలనలో కార్యకర్తలే బాగుపడ్డారు తప్పా ఒక్క సామాన్య కుటుంబం బాగుపడిందా అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో జరిగిన అభివృద్ధిని లిఖితపూర్వకంగా చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. టీడీపీ నాయకులకు సత్తా ఉంటే బహిరంగ చర్చకు రావాలన్నారు. నాలుగున్నరేళ్లలో ప్రజల్ని పట్టించుకోని అచ్చెన్నాయుడు ఎన్నికల సమీపిస్తుండడంతో హడావుడి కార్యక్రమాలు చేయడాన్ని అందరూ గమనిస్తున్నారన్నారు.

అక్కుపల్లి తీరంలో ఆధ్యాత్మికశోభ

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి శివసాగర్ తీరంలో బుధవారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. తీరం పరిసర ప్రాంతంలో వెలసిన నీలకంఠేశ్వర స్వామి ఆలయ ప్రాంగాణంలో నిర్మించిన సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం బుధవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ యజ్ఞ హోమాలతో పాటు ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో జీర్ణోద్ధరణ, శివలింగ పునఃప్రతిష్ట సహిత కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, అధిక భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు.


ఆలయ ప్రతిష్టను నిర్వహిస్తున్న అర్చకులు

డిప్యూటీ సివిల్ సర్జన్‌గా డాక్టర్ మేఘన



కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి డిప్యూటీ సివిల్ సర్జన్‌గా డాక్టర్ అగ్గున మేఘనకు పదోన్నతి కల్పిస్తూ వైద్యవిధాన పరిషత్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. మేఘన ఎండీ జనరల్ మెడిషన్ పూర్తిచేసి ప్రస్తుతం ఇదే ఆస్పత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా, సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ పదోన్నతి పొందారు. ఆమెకు ఆస్పత్రి అభినందనలు తెలియజేశారు.

కిడ్నీ ఆస్పత్రి ఫిజీషియన్‌గా రామనరేష్


డాక్టర్ రామనరేష్

కాశీబుగ్గ: పలాస డాక్టర్ వైఎస్సార్ కిడ్నీ పరిశోధన కేంద్రం, 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, డయాలసిస్ కేంద్రానికి ఎండీ ఫిజీషియన్‌గా డాక్టర్ పొన్నాడ రామనరేష్ నియమితులయ్యారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. రామనరేష్ ప్రస్తుతం సోంపేట ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో పని చేస్తున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

● సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

టెక్కలి: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ అధికారులకు సూచించారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో టెక్కలి, నందిగాం మండలాలకు చెందిన సెక్టోరియల్ అధికారులు, పోలీస్ సిబ్బందితో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చేవారికి మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చూడాలన్నారు. ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సదుపాయాలు అవసరమైన చోట ఏర్పాట్లు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం పోలింగ్ కేంద్రాల వారీగా సదుపాయాలపై ఆయా సెక్టోరియల్ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సమావేశంలో టెక్కలి, నందిగాం తహసీల్దార్లు బాలమురళీకృష్ణ, పద్మావతి, ఎన్నికల డీటీ శంకరరావు ఉన్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్‌కమర్

ఒడియా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి


మాట్లాడుతున్న సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సురేష్‌కుమార్‌పాణిగ్రాహి

మందస: ఒడియా సంస్కృతి, సంప్రదాలయాల పరిరక్షణకు కృషి చేస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు సురేష్‌కుమార్‌పాణిగ్రాహి, ఎంపీటీసీ సభ్యుడు సీర లోకనాథం అన్నారు. బుడారిసింగి పంచాయతీ కృష్ణాపురంలో ఒడియా ఆధ్యాత్మిక కార్యక్రమాలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మందస సంస్థానాన్ని రాజులు పరిపాలించే నాటి నుంచి ఒడిశాలోని ఆచార, వ్యవహారాలు ఈ ప్రాంతంతో ముడిపడి ఉన్నాయన్నారు. బుడారిసింగి ప్రాంతాన్ని పాలించే సామంతరాజుల హయాంలో కొంతభాగం ఒడిశాలో ఉండేదని గుర్తు చేశారు. దీంతో మందస మండలంలోని పలు ప్రాంతాల్లో ఒడిశా సంస్కృతి కొనసాగుతోందన్నారు. ఈ సందర్భంగా ఒడియాలో రామాయణ్ నాటకాన్ని ప్రదర్శించారు. ఏకధాటిగా 24 గంటల పాటు కొనసాగే ఈ నాటకాన్ని తిలకించడానికి చుట్టు పక్కల గల పలు గ్రామాల నుంచి ఎక్కువ సంఖ్యలో ప్రజలు వచ్చారు. కార్యక్రమంలో కళాకారులు జలంధర్‌సాహు, జగన్నాథగౌడో, ఉద్దానోపూర్ణచంద్రో, రుషిబెహరా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పుణ్యపాఢి, టుకునాపాఢి, బిజయ్‌గౌడో పాల్గొన్నారు.

సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి

సోంపేట: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేకూరిన లబ్ధిని ప్రతి కుటుంబానికి పార్టీ శ్రేణులు తెలియజేయాలని ఎంపీపీ నిమ్మన దాస్ అన్నారు. బెంకిలి, జింకిభద్ర సచివాలయాల పరిధిలోని పార్టీ కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులతో సోంపేటలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అభ్యర్థుల విజయానికి 45 రోజులు సైనికుల్లా కష్టపడాలన్నారు. మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జింకిభద్ర, బెంకిలి సర్పంచ్‌లు తామాడ పద్మావతి, పిరియా దేవిక, పార్టీ నాయకులు చింత ప్రకాష్, సాహుకారి జానీ, కోట రాజు, బత్తుల శంకరరావు, పోలక బాబూరావు, తట్ట షణ్ముఖరావు, అనంత్ పెద్ద కోట ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నిమ్మన దాస్

ప్రభుత్వ వైద్య సేవలు భేష్

వజ్రపుకొత్తూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు బాగున్నాయని శ్రీరామచంద్ర యూనివర్సిటీ (చెన్నై) రిసెర్చ్ ప్రతినిధులు కొనియా డారు. అక్కుపల్లి, వజ్రపుకొత్తూరు ప్రాథమిక అరోగ్య కేంద్రాలను బుధవారం సందర్శించి అక్కడి వైద్యాధికారులతో మాట్లాడారు. కిడ్నీ సమస్య వేధిస్తున్న ఉద్దాన ప్రాంతంలో కూడా పర్యటించి ప్రజలు పాటిస్తున్న జాగ్రత్తలు, తీసుకుంటున్న ఆహారం, జీవన విధానాలు, వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. పర్యటనలో యూనివర్సిటీ పరిశోధన ప్రతినిధులు సంధ్య, వేణుగోపాల్, యోగేష్‌తో పాటు వైద్యాధికారులు కనిష్క్, వైద్య బృంద సభ్యులు ఉన్నారు.


వైద్యాధికారి కనిష్క్‌తో మాట్లాడుతున్న యూనివర్సిటీ పరిశోధన ప్రతినిధులు

సాంకేతిక పరిజ్ఞానంపై మక్కువ పెంచుకోవాలి

టెక్కలి: ఇంజినీరింగ్ విద్యార్థులంతా సాంకేతిక పరిజ్ఞానంపై మరింత మక్కువ పెంచుకోవాలని టాటా టెక్నాలజీ స్ట్రాటజికల్ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ రబీంద్రషా సూచించారు. టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో వికసిత్ భారత్ 2047లో భాగంగా ఫ్యూచర్ ఆఫ్ మెబిలిటి టెక్నాలజీకల్ ఇన్నోవేషన్ అంశంపై బుధవారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సాంకేతిక అభివృద్ధితోనే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. సహజ వనరుల వినియోగంతో పాటు వాతావరణ సమతుల్యత కాపాడే విధంగా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవాలని రబీంద్రషా వెల్లడించారు. కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ఐఐసీ ప్రెసిడెంట్ జి.సతీష్‌కుమార్, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, సదస్సు కోఆర్డినేటర్ వి.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

వాహనదారులు బాధ్యతగా ఉండాలి

ఇచ్ఛాపురం: ద్విచక్ర వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలని సీఐ టి.ఇమ్మాన్యూయేల్‌రాజు అన్నారు. పట్టణంలోని ద్విచక్ర వాహనాలు, హ్యాండిల్ ల్యాక్ వేయకుండా పార్కింగ్ చేసిన వాహనదారులతో పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం అవగాహన కల్పించారు. బాధ్యతలేకుండా వ్యవహరిస్తే వాహనదారులు దొంగతనానికి గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై ఎస్.లక్ష్మణరావు, కవిటి ఎస్సై రాము ఉన్నారు.